visit Internet Edition @ www.nellore.com


# జమీన్ రైతు

స్థాపకుడు : నెల్లూరు వెంకట్రామానాయుడు    సంపుటి : 70    సంచిక : 50    3.12.1999 శుక్రవారం    12 పేజీలు    విడిప్రతి: రూ.2.00లు    జీవప్రదాత : నెల్లూరు శ్రీరామమూర్తి



సరికొత్త డిజైన్లకు, అందమైన ఆభరణాలకు
మా షోరూంకు విచ్చేయండి
మా నూతన షోరూం ప్రారంభ సందర్భంగా ప్రతి కొనుగోలుపై ఒక ప్రత్యేక బహుమతి కలదు.
— యం. రఘురాం
KJ KRISHNA JEWELLERY
CHINNA BAZAAR
NELLORE - 1
Ph: 327531, 324680
(CENTRALLY AIR-CONDITIONED)


బాలాజీలాకర్స్ డిపాజిటర్ల పేరుతో రౌడీ మూకలు ఇళ్ళలోని ఆడవారిని వేధిస్తున్నాయి!

# నెల్లూరును దగాకోర్ల చేతికి అప్పచెప్పిందా పోలీసు?

నెల్లూరు టౌన్‌లో ఫైనాన్స్ కంపెనీల వ్యవహారం కంపు కంపుగా తయారౌతూంది. గలీజు వాతావరణం సృష్టిస్తూంది. మాయమాటలతో, ఖరీదైన ప్రకటనలతో ప్రజలకు కుచ్చుటోపీ పెట్టిన నయవంచకులు నిక్షేపంగా వున్నారు. వారి ఇళ్ళు, కార్లు, ఖరీదైన జీవనశైలి అబ్బో కొనసాగుతూనే వున్నాయి; తమ పిల్లల పెళ్ళిళ్ళు, కుటుంబ కార్యక్రమాలు అట్టహాసంగా, ఆడంబరంగా జరిపించుకొంటూనే వున్నారు. సమాజంలో వారి హోదా, అంతస్తు మారడం లేదు. కాని వారిని నమ్మిన అమాయకులు, ఆశ్వాసపరులు సర్వ నాశనమై పోతున్నారు. వారి కుటుంబాలు ఛిద్రమైపోతున్నాయి.

మధ్యపెట్టి, దోచుకోవడంతో సరిపెట్టుకోవడం లేదు ఈ కంపెనీలు. ఏ కంపెనీ నిర్వాహకుడైనా దుర్బుద్ధి, దురాశ, దురాలోచన, దుర్మార్గం వంటి దుర్లక్షణాలు

> **బాకీదారులు చెల్లించే సొమ్ము నిజమైన డిపాజిట్‌దార్లకు చేరుతుందన్న నమ్మకం కల్గడం లేదు; కోర్టులో చెల్లించి, న్యాయంగా పంపకం చేయడం సమంజసం!**

మూర్తీభవించిన వారు కావడంతో కంపెనీలు మూతపడిన తర్వాత కూడా లాభం పొందడానికి కుట్రలు, కుతంత్రాలు పన్నుతున్నారు. చేజారిన డబ్బు ఎంతో కొంతైనా రాబట్టుకుందామన్న ఆతృతతో అమాయక జనం కంపెనీ నిర్వాహకుల మాయలోపడి మరింత రొష్టు పడుతున్నారు. ఈ అయోమయ పరిస్థితిని అడ్డం పెట్టుకొని టౌన్‌లో గౌరవనీయ కుటుంబాలతో తమకు వున్న అసూయను, వ్యక్తిగత కక్షను తీర్చుకొంటున్నారు ఇంకొందరు. అనవసరంగా, అన్యాయంగా బురద చల్లుతున్నారు. మరొక ప్రక్క పోలీసు ప్రవర్తన అభ్యంతరకరంగా వుంటున్నది. చట్టం ప్రకారం పోతే చేజారిన డబ్బు తిరిగి రాబట్టుకోవడం కష్టం అనే అభిప్రాయంతో వారు ధన లావాదేవీ వివాదాలను వీధిరౌడీల పంచాయతీలకు వదలి పెడుతున్నారు.

ఇవన్నీ చెయిన్ రియాక్షన్ వలె గొలుసు కట్టు కథల వలె జరిగిపోతున్నాయి. ఫలితంగా టౌన్‌లో వాతావరణం కలగా పులగమౌతున్నది; రభసగా మారుతున్నది.

బాలాజీ లాకర్స్ విషయంలో జరుగుతున్నదిదే! టౌన్‌లోని చాలా ఫైనాన్స్ కంపెనీల వలె బాలాజీ లాకర్స్ సైతం బోర్డు త్రిప్పింది. డిపాజిటర్లు గగ్గోలు పెట్టారు. కాని ఆ కంపెనీ నిర్వాహకుడు అందరి వలె వూరువదలి పారిపోకుండా డిపాజిటర్లకు నచ్చ చెప్పుకొని; తన అప్పులు, ఆస్తులు

తరువ 12వ పేజీలో

# మాగుంటీయులపై నిందలు!

## ఆర్‌బిఎఫ్ సాకుతో వ్యక్తిగత కక్ష తీర్చుకొంటున్నారు!

బాలాజీ లాకర్స్‌ది ఆ పరిస్థితి అయితే - ఆర్‌బిఎఫ్‌ది మరొక రకమైన దురన్యాయం. వాళ్ళు ఏకంగా కంపెనీ మూసేసి, తట్టాబుట్టా సర్దుకొని మద్రాసుకు పలాయనం చిత్తగించారు. ఆ పాపం చేసింది - ఆ కంపెనీ నిర్వాహకులైన తమిళులు; కాని నింద మాత్రం మాగుంట కుటుంబీకుల మీద పడింది. బాలాజీ లాకర్స్ వలెనే ఇక్కడా ఒక డిపాజిట్‌దార్ల సంఘం ఏర్పడింది. వారిలో ఎవరు డిపాజిటర్లో, ఎవరు కాదో తెలియదు. కాని వారి తరపున పి.వి.సుబ్బారెడ్డి అనే వ్యక్తి అసహ్యంగా నోరు పారేసుకున్నాడు; ఆగం సృష్టిస్తున్నాడు. ఈ సంఘం చేసే ఆరోపణల సారాంశం - ఆర్‌బిఎఫ్ దివాలాకు, తమ డిపాజిట్ల నష్టానికి కారకులు మాగుంట శ్రీనివాసులురెడ్డి - అని!

> **వీరికి కావలసింది తమ డిపాజిట్లువాపసా? నోటిదురద తీరడమా?**

ఆర్‌బిఎఫ్‌లో మాగుంట కుటుంబీకులు డైరక్టర్లు; ఇది తమ బ్యాంకు అని తెలపడానికి మాగుంట సుబ్బరామరెడ్డిగారి ఫోటోను కార్యాలయంలో పెట్టారు; అందువల్ల దీన్ని మాగుంట బ్యాంకు అనుకున్నాం; ఆ నమ్మకంతో డిపాజిట్లు చేశాం; వారి ఆఫీసులో ఉన్నతోద్యోగి శరత్‌బాబు సోదరుడే దీనికి బ్రాంచి మేనేజర్ కావడంతో మరీ అధికంగా నమ్మాం. మాగుంట శ్రీనివాసులు రెడ్డి ఎన్నికల ఖర్చు కోసం, తమ వ్యాపారాల కోసం బినామీ పేర్లతో ఆర్‌బిఎఫ్ నుంచి అప్పుతీసుకొని, 30కోట్ల వరకు ఎగనామం పెట్టారు. అందువల్లే ఈ - కంపెనీ దివాలా తీసింది. శరత్‌బాబు హైటెక్ డ్రామా ఆడి మమ్మల్ని మోసం చేశారు. అందువల్ల శరత్‌బాబుపైన, మాగుంట శ్రీనివాసులు

తరువ 7వ పేజీలో

అల్లూరు ఘోరం

# దోపిడీకి వచ్చి ఇద్దర్ని నరికేశారు!

అల్లూరులో 2తేది అర్ధరాత్రి దోపిడి దొంగలు ఒక పెట్రోలు బంకుపై దాడి చేసి ఇద్దరు వ్యక్తులను దారుణంగా చంపి లక్ష రూపాయల నగదు దోచుకెళ్ళారు. అత్యంత కిరాతకంగా, పాశవికంగా జరిగింది దుర్ఘటన.

అల్లూరు దక్షిణ శివార్లలో మార్కెటింగ్ గోడౌన్సు ప్రక్కన, రోడ్డునానుకొని వుంది ఈ పెట్రోలు బంకు; దీని పేరు హేమలత ఫిల్లింగ్ స్టేషన్. నెల్లూరులో ప్రాక్టీసు చేస్తున్న ఒక జూనియర్ మహిళా న్యాయవాది బంకుకు యజమానురాలు. రాత్రి పదిగంటల తర్వాత బంకు మూసేసి, దీనిలో పనిచేసే ఉద్యోగి సయ్యద్ హజరత్ బాబు, వాచ్‌మెన్ వంగల్లు మస్తానయ్య బంకులోనే నిద్రిస్తారట. ప్రక్కన పొలాలలో తాటిచెట్లకు కల్లుగీసుకొనే గురుస్వామి అనే వ్యక్తి కూడా ఆ రాత్రి అక్కడ వుండినాడట. అర్ధరాత్రి దాటిన తర్వాత ఏ సమయంలో బందిపోట్లు; అక్కడకు వచ్చారో కాని, ఈ ముగ్గురినీ కత్తులతో గొంతు కోసేరు. డబ్బు దాచివుంచిన గోద్రేజ్ లాకర్‌కు తాళం దొరకక పోవడంతో, దాన్ని బిగించి పెట్టిన టేబుల్‌తో సహా ఎత్తుకెళ్లారు. అందులో లక్ష రూపాయల నగదు వుండింది. వేకువ ఝామున దారిన పోయేవారు ఎవరో గమనించి జవాన్ని అలర్ట్ చేయడంతో

> **ఎస్పీగారూ - ఈ నరహంతకులను పట్టుకోవడం మీకొక సవాల్!**

పోలీస్ సంఘటనా స్థలికి వెళ్లింది. అప్పటికే హజరత్‌బాబు, మస్తానయ్యల ప్రాణం పోయింది. గురుస్వామి కొనవూపిరితో మూలుగుతుండడం గమనించి, ఆస్పత్రికి తరలించారు.

బందిపోట్లకు, ఈ ముగ్గురికి మధ్య

తరువ 7వ పేజీలో


వార్షికోత్సవ సందర్భంగా ప్రతి కొనుగోలుపై ఉచిత బహుమతి

చందన బ్రదర్స్‌వారి 4వ వార్షికోత్సవ వేడుకలకు ఆహ్వానం

పట్టు చీరలు, బిన్నీ, అపూర్వ చీరలపై
సబ్సిడీ ధరల పథకం!
మరియు
ఈ శతాబ్దికి అఖరి అవకాశం...

ప్రత్యేకంగా హ్యాండ్‌లూమ్స్, సూరత్‌శారీస్
కలకత్తాఫ్యాన్సీ శారీస్, సూటింగ్స్, షర్టింగ్స్, రెడీమేడ్స్‌పై వార్షికోత్సవ
ప్రత్యేక రాయితీ పథకం!



స్వర్ణాంధ్రప్రదేశ్ వస్త్ర వ్యాపారంలో సంచలనం.

ఆంధ్రప్రదేశ్‌లో అతి తక్కువ ధరలతో అత్యధిక నాణ్యమైన వస్త్రాలనందించే అతి పెద్ద సంస్థ.

ఆంధ్రప్రదేశ్ వస్త్ర వ్యాపారంలో అనూహ్యం.
తగ్గింపు ధరలకంటే మిక్కిలి తగ్గింపు ధరలలో అందించడమే
చందనవారి సబ్సిడీ, రాయితీల పథక ఉద్దేశ్యం.

చందన బ్రదర్స్
నెల్లూరు

With Best Compliments from
HANUMAN SAREE NIKETHAN - Dharmavaram.
SNEHA SILK KENDRA - Bangalore.

Raji Ads, Ph: 324110, 327721

